# త్రియేక దేవునికి స్తుతి! - 01

1) హల్లెలూయ..
2) తండ్రివైన దేవా, యెహోవా! నీకే స్తుతులు, స్తోత్రములు.
3) ప్రభువైన యేసయ్యా! నీకే స్తుతులు స్తోత్రములు.
4) తండ్రి కుమారా పరిశుద్ధాత్మ దేవా! నీకే స్తుతులు, స్తోత్రములు.
5) త్రియేక దేవా! నీకే స్తుతులు స్తోత్రములు.
6) సృష్టికర్తవైన దేవా, యెహోవా! నీకే స్తుతులు, స్తోత్రములు, వందనములు.
7) అత్యున్నత సింహాసనమునందు ఆసీనుడవైన మా దేవా, యెహోవా!
నీకే స్తుతులు, స్తోత్రములు, వందనములు.
8) సైన్యములకు అధిపతియగు యెహోవా పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు;
పరిశుద్ధుడవైన దేవా, యెహోవా నీకే స్తుతులు, స్తోత్రములు, నమస్కారములు.
9) సర్వలోకము యెహోవా మహిమతో నిండియున్నది. ఆమేన్...ఆమేన్..ఆమేన్..
10) యెహోవా నిస్సి! మా విజయ ధ్వజమైన యెహోవా నీకే స్తుతులు.
11) యెహోవా రాఫా! స్వస్థపరచు మా యెహోవా నీకే స్తుతులు.
12) యెహోవా యీరే! సమకూర్చు మా యెహోవా నీకే స్తుతులు.
13) యెహోవా షమ్మా! తోడైయున్న మా దేవా నీకే స్తుతులు.
14) యెహోవా షాలోమ్! సమాధానకర్తవైన ప్రభువా నీకే స్తుతులు.
15) కనికర సంపన్నుడా! నీకే స్తుతి, స్తోత్రములు నమస్కారములు.
16) దయామయుడా! నీకే స్తుతులు స్తోత్రములు నమస్కారములు.
17) రోషముగల యెహోవా దేవా! నీకే స్తుతులు, స్తోత్రములు.
18) భూరాజులకు భీకరుడవైన యెహోవా! నీకే స్తుతులు, స్తోత్రములు.
19) సర్వశక్తిమంతుడా, సర్వాంతర్యామి! నీకే స్తుతులు స్తోత్రములు.
20) ఆకాశమును నీ సింహాసనముగాను, భూమిని
నీ పాదపీఠముగాను చేసుకొనిన దేవా యెహోవా! నీకే స్తుతులు, స్తోత్రములు.
21) సర్వశరీరులకు దేవా, యెహోవా! నీకే స్తుతులు, స్తోత్రములు.
22) ఎఱ్ఱసముద్రమును రెండు పాయలుగా చేసిన దేవా! నీకే స్తుతులు, స్తోత్రములు.
23) సర్వలోకమునకు అధిపతివైన దేవా, నీకే స్తుతులు, స్తోత్రము.
24) ఆకాశమునుండి మన్నాను కురిపించిన దేవా! నీకే స్తుతులు స్తోత్రములు.
25) ఆశ్చర్యకరుడవైన దేవా, యెహోవా నీకే స్తుతులు, స్తోత్రములు.
26) ఆలోచనకర్తవైన దేవా, యెహోవా నీకే స్తుతులు స్తోత్రములు.
27) బలవంతుడవైన దేవా, యెహోవా నీకే స్తుతులు స్తోత్రములు.

28) నిత్యుడగు తండ్రివైన దేవా, యెహోవా నీకే స్తుతులు, స్తోత్రములు.
29) సమాధానకర్తయగు అధిపతివైన దేవా! నీకే స్తుతులు, స్తోత్రములు.
30) ప్రేమామయుడా, యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.
31) పాపుల రక్షకా, యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.
32) మృత్యుంజయుడా, యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.
33) ఆదియందు వాక్యమైయున్న యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.
34) ప్రార్థన ఆలకించువాడా, యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.
35) అగ్నిజ్వాల నేత్రములు కలిగిన దేవా, యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.
36) అపరంజిలాంటి పాదములు కలిగిన దేవా, యేసయ్యా! నీకే స్తుతులు.
37) ఆది సంభూతుడవైన యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.
38) విన్నపములను ఆలకించువాడా, విన్నపములకు జవాబు ఇచ్చువాడా,
యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.
39) మరణముయొక్కయు, పాతాళలోకముయొక్కయు,
తాళపుచెవులను స్వాధీనపరచుకొనిన దేవా, యేసయ్యా! నీకే స్తుతులు.
40) రక్తవర్ణుడా, ధవళవర్ణుడా! నీకే స్తుతులు, స్తోత్రములు.
41) అన్ని నామముకన్నా పై నామము కలిగినవాడా, యేసయ్యా! నీకే స్తుతులు.
42) కృపా సత్యసంపూర్ణుడా, యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.
43) పాపమునుండియు దుష్టత్వమునుండియు మమ్మును విడిపించిన
దేవా,యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.
44) ఓ మరణమా నీ విజయ మెక్కడ? ఓ మరణమా నీ ముల్లెక్కడ? అని
విజయమునందు మరణమును మ్రింగివేసిన దేవా, యేసయ్యా! నీకే స్తుతి.
45) శ్రీమంతుడా, లోకరక్షకుడా, మా రక్షణ శృంగమా, యేసయ్యా! నీకే స్తుతి.
46) మంచి కాపరివైన మా యేసయ్యా, గొప్ప కాపరివైన మా యేసయ్యా,
ప్రధాన కాపరివైన మా యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.
47) శాపమునుండి మమ్ములను విడిపించడానికి నీవే సిలువలో
శాపగ్రహిగా వ్రేలాడినందుకు నీకే స్తుతులు, స్తోత్రములు.
48) దావీదు చిగురైన యేసయ్యా! నీకే స్తుతి, స్తోత్రములు, వందనములు.
49) యూదాగోత్రపు కొదమ సింహమైన యేసయ్యా! నీకే స్తుతులు.
50) గాలి తుఫానును గద్దించి నిమ్మళపరిచిన యేసయ్యా! నీకే స్తుతులు.
51) నీళ్ళను ద్రాక్షారసముగా మార్చిన యేసయ్యా! నీకే స్తుతులు.
52) చనిపోయిన లాజరును నాలుగు దినముల తరువాత
సజీవుడిగా లేపిన దేవా, యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.
53) మేము ఇంకను పాపులమైయుండగా మా కొరకు మరణించిన
దేవా యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.
54) నా స్వస్థత కొరకు గాయపరచబడిన యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.

55) వాగ్దానములను ఇచ్చి వాగ్దానములను నెరవేర్చు గొప్ప దేవా,
యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.

56) గుండె చెదరిన వారిని బాగుచేయువాడా, వారి గాయములను
కట్టువాడా పరిశుద్ధాత్మ దేవా! నీకే స్తుతులు, స్తోత్రములు.

57) పదివేలలో అతిసుందరుడా, అతికాంక్షనీయుడా యేసయ్యా! నీకే స్తుతి.

58) కన్నుల ప్రతిభాష్పబిందువులను తుడిచివేయువాడా,
సింహాసనాసీనుడవైన దేవా! నీకే స్తుతులు, స్తోత్రములు.

59) ప్రేమాస్వరూపివైన యేసయ్యా! నీ మార్పులేని ప్రేమను బట్టి నీకే స్తుతి.

60) మా రక్షణశృంగమా, మా విమోచకుడవైన యేసయ్యా! నీకే స్తుతులు.

61) వారి పాపములను వారి అక్రమములను ఇకను ఎన్నటికిని
జ్ఞాపకముచేసికొనను అని, వాగ్దానము చేసిన యేసయ్యా! నీకే స్తుతులు.

62) అపవాది క్రియలను లయపరచిన యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.

63) "ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నాను"
అని వాగ్దానము చేసిన యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.

64) ఎండిన ఎముకలను జీవింపజేయువాడా, పరిశుద్ధాత్మ దేవా! నీకే స్తుతులు.

65) పుట్టు గుడ్డివారిని స్వస్థపరచిన యేసయ్యా! నీకే స్తుతులు, స్తోత్రములు.

66) 38 యేండ్లు పక్షవాయువుగలవారిని స్వస్థపరచిన యేసయ్యా! నీకే స్తుతులు.

67) 12 యేండ్ల రక్తస్రావము గల స్త్రీని స్వస్థపరచిన యేసయ్యా! నీకే స్తుతులు.

68) 18 యేండ్లుగా నడుము వంగిన స్త్రీని స్వస్థపరచిన యేసయ్యా! నీకే స్తుతులు.

69) శాశ్వతమైన ప్రేమతో మమ్ములను ప్రేమించుచున్న యేసయ్యా!
నీకే స్తుతులు స్తోత్రములు.

70) చనిపోయిన లాజరును నాలుగు దినముల తర్వాత మృతులలో నుండి లేపిన
యేసయ్య, నీకే కృతజ్ఞత స్తుతులు, స్తోత్రములు, వందనం.

71) సముద్రం మీద నడిచిన మహా ఘనుడైన దేవా యేసయ్య,
నీకే స్తుతులు, స్తోత్రములు, వందనములు, నమస్కారములు.

72) సంఘమును కొనిపోవడానికి మధ్య ఆకాశమునకు పెళ్లికుమారుడుగా రానయున్న
రాజులకు రాజా మా యేసయ్య, నీకే స్తుతులు స్తోత్రములు.

73) తండ్రి కుమారా పరిశుద్ధాత్మ దేవా! నీ ఘనమైన, శ్రేష్ఠమైన, పరిశుద్ధమైన,
మహోన్నతమైన నామమునకు స్తుతులు, స్తోత్రములు, వందనములు,
నమస్కారములు చెల్లించుకొనుచున్నాము.. ఆమేన్! ఆమేన్!! ఆమేన్!!!

సమకూర్పు:
దైవజనులు డా.. ఇమ్మానుయేలు సన్నిధి, ఎల్లద్దాయి.